క్లుప్తంగా

ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న హెచ్ఎం చిన్నంనాయుడు, ఉపాధ్యాయ సిబ్బంది

గంట్యాడ: ప్రభుత్వం కేటాయించిన సెలవుల్లో తక్కువ సెలవులను వినియోగించుకున్న లక్కిడాం ఉన్నత పాఠశాలలోని హిందీ పండి ట్ మూలపర్తి దేవుడు, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయడు నెమ్మాది కళ్యాణ్‌కుమార్‌ను హెచ్ఎం చిన్నంనాయుడు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వర్రి రామావతారం, బంకురు వెంకటరమణ, మిడతాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

రూ.17.50 లక్షలతో ఇంటింట కుళాయిలు



కుళాయి పనులకు భూమిపూజ చేస్తున్న ప్రజాప్రతినిధులు

వేపాడ: మండలంలోని కొండగంగుబూడి పంచాయతీ శివారు సీతారామపురం గ్రామంలో జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా రూ.17.50 లక్షలతో ఇంటింట కుళాయిల ఏర్పాటుకు సర్పంచ్ బంగారయ్య,ఎంపీటీసీ ముత్యాలమ్మ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకంలో భాగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్తంగా మంజూరు చేసిన నిధులతో గ్రామంలో ప్రతీ ఇంటికి కుళాయి ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మెరపల సత్యనారాయణ, మాజీ వీఆర్‌ఓ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీలు

కొత్తవలస: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీఆర్‌ఓ గణపతిరావు సోమవారం తనిఖీలు నిర్వహించారు. రికార్డులను, మ్యుటేషన్ కోసం అందిన దరఖాస్తులను పరి శీలించా రు. అలాగే స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలలో ఎన్నింటిని పరిష్కరించారని తహసీల్దార్ డి.ప్రసాదరావును అడిగి తెసుకున్నారు. స్పందన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్(ఏపీటీఎఫ్) 2023 సంవత్సర క్యాలెండర్‌ను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మీసాల విజయలక్ష్మి, ఏఎంసీ మాజీ చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు సోమ వారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మీసాల వెంకటరమణ, మండల శాఖఅధ్యక్ష, కార్యదర్శులు జగన్నాథరావు, అచ్చెంనాయుడు, ప్రతినిధులు మన్నెపూరి రమేష్, జి.వి.రమణ, ఎం.పాపినాయుడు, వెంకటేశ్వర్లు, బాలగురువు, కె.రమేష్, ఈశ్వరరావు,జగదీష్ పాల్గొన్నారు.

9 నుంచి మండలస్థాయి వాలీబాల్ పోటీలు

- విజేతకు రూ.లక్ష నగదు బహుమతి

కొత్తవలస: శారద మెటల్స్ కర్మాగారం ఆధ్వర్యంలో కొత్తవలస ఉన్నత పాఠశాల క్రీడామైదానం వేదికగా ఈనెల 9వ తేదీ నుంచి 12 వ రకు మండలస్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆర్గనైజర్‌లు శంకర్,సంతోష్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పోటీల్లో పాల్గొనాలనుకునే జట్లు ఈ నెల 6లోగా తమ వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. విజేతగా నిలిచిన జట్టుకు లక్ష రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.50వేలు, తృతీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.10 వేల చొప్పున నగదు బహుమతి అందజేయనున్నట్లు పేర్కొన్నారు.వివరాలకు 94935 49621,94935 48330 నంబర్లను సంప్రదించాల ని సూచించారు.


అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చీపురుపల్లి: ఐసీడీఎస్ చీపురుపల్లి ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 8 అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులు, 1 మినీ అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు అర్హుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పీఓ కె.వి.ఎస్.రాజేశ్వరి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. చీపురుపల్లి మండలంలోని ఆర్టివలస, మోదుగులపేట, పుర్రేయవలస, గరివిడి మండలంలోని ఏనుగువలస, దేవాడ-1, మెరకముడిదాం మండలంలోని సాతాంవలస-2, పులిగుమ్మి, కొండలావేరు అంగన్‌వాడీ కేంద్రాల్లో హెల్పర్ పోస్టులు, మెరకముడిదాం మండలంలోని మిరాసిపేట కేంద్రంలో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. పదోతరగతి ఉత్తీర్ణులైన, ఆ గ్రామానికి చెందిన వివాహితులై, 21 నుంచి 35 ఏళ్లలోపు వయస్సు ఉన్నవారు అర్హులను తెలిపారు. ఆసక్తి ఉన్న వారు ఈ నెల 7వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

వైభవంగా వైకుంఠ ఏకాదశి పూజలు

వైకుంఠ ఏకాదశి పర్వదినం నేపథ్యంలో వైష్ణవాలయాలు సోమవారం భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే ఆలయాల్లో అర్చకులు శ్రీదేవి,భూదేవీ సమేత వేంకటేశ్వరస్వామి వారిని, కృష్ణభగవానుడిని ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు, అభిషేకాలు చేశారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. జామి మండలంలోని అన్నంరాజుపేట పుష్పగిరి వేణుగోపాలస్వామి ఆలయంలో స్వామి వారిని జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దంపతులు, రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి దర్శించుకున్నారు. ఆయా ఆలయాల వద్ద భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ కమిటీలు తగిన ఏర్పాట్లు చేశాయి.

– సాక్షి నెట్‌వర్క్



శృంగవరపుకోట: ఎస్.కోట గాయిత్రీ ఆలయంలో పూజలందుకుంటున్న స్వామి వారు



జామి: అన్నంరాజుపేట వేణుగోపాలస్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు



జామి: అన్నంరాజుపేటలో విశిష్ట అలంకరణలో పూజలందుకుంటున్న వేణుగోపాలస్వామి



జామి: భీమసింగి సుగర్ ఫ్యాక్టరీ వద్ద ఆలయంలో పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి



బొండపల్లి: దేవుపల్లి రాజరాజేశ్వరి దేవి ఆలయంలో పూజలు చేస్తున్న విద్యార్థులు



చీపురుపల్లి: శివరాం రోడ్‌లో కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో క్యూలో ఉన్న భక్తులు



దత్తిరాజేరు: గడసాం వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు



చీపురుపల్లి: ఆంజనేయపురంలో పూజలందుకుంటున్న వేంకటేశ్వరస్వామి



చీపురుపల్లి: శివరాం రోడ్‌లో కల్యాణ వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం చేస్తున్న అర్చకులు



శృంగవరపుకోట: ఎస్.కోట వేణుగోపాల స్వామి ఆలయంలో నవనీత సేవలో స్వామివారు



వేపాడ: వేపాడ గోపాలకృష్ణదేవాలయంలో పూజలందుకుంటున్న శ్రీకృష్ణ పరమాత్ముడు



వేపాడ: వేపాడలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలందుకుంటున్న స్వామి వారు



జామి: అన్నంరాజుపేట వేణుగోపాలస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య దంపతులు



గజపతినగరం: గజపతినగరం వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులకు హారతి ఇస్తున్న అర్చకులు



దత్తిరాజేరు: దత్తి గ్రామంలో పూజలు చేస్తున్న భక్తులు

అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

జామి: సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల పక్షపాతి అని, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆయన పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని అలమండ గ్రామంలో సోమవారం 'గడప గడపకు మనప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి మూడున్న రేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో పథకాల ద్వారా కలిగిన లబ్ధిని ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను ఆరా తీశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల కోసం దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలు చేయనన్ని పథకాలను సీఎం జగన్ మన రాష్ట్రంలో అమలు చేస్తున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాసమస్యలు నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కరించడమే ధ్యేయంగా 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష పార్టీల మోసపూరిత వాగ్దానాలు, మాటలను నమ్మవద్దని ప్రజలను కోరారు. జెడ్పీటీసీ గొర్లె సరయు, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ కాకర్ల పూడి సూరిబాబురాజు, వైస్ ఎంపీపీ గేదెల వెంకటరావు, సర్పంచ్ కోట పాపమ్మ,ఉప సర్పంచ్ లగుడు దేముడు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు సచివాలయ సిబ్బంది,వలంటీర్లు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు కేజీబీవీ విద్యార్థినులు



గంట్యాడ: రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్థినులతో ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి



చీపురుపల్లిరూరల్: తాటిగూడ ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న హెచ్ఎం రామారావు



దత్తిరాజేరు: దత్తిరాజేరు ఉన్నత పాఠశాల విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గంట్యాడ: మండలంలోని కొఠారుబిల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ) విద్యార్థినులు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అండర్-14 విభాగం త్రోబాల్ పోటీలకు కె.అశ్విని, సబ్‌జూనియర్ వాలీబాల్, అండర్-17 నెట్ బాల్ పోటీలకు బి.మేరీగ్రేస్, అండర్- 17 షూటింగ్ బాల్ పోటీలకు ఎస్.చాందిని, అండర్ -19 విభాగాల్లో నెట్ బాల్ పోటీలకు డి.మహిమ అర్హత సాధించారు. వీరిని కేజీబీవీ ప్రిన్సిపాల్ అల్లు జ్యోతి సోమవారం అభినందించారు.

బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు..

దత్తిరాజేరు: స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి.యగ్నేష్, జి.కేతన్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికయ్యారని హెచ్ఎం రామునాయుడు సోమవారం తెలిపారు. త్వరలో కడప జిల్లాలో నిర్వహించనున్న పోటీల్లో వీరు పాల్గొంటారని హెచ్ఎం చెప్పారు. విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

రాష్ట్రస్థాయి రెజ్లింగ్‌లో కాంస్యం

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని తాటిగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని కెల్ల రమణమ్మ రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీల్లో కాంస్య పతకం సాధించిందని హెచ్ఎం పి.రామారావు సోమవారం తెలిపారు. అలాగే రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు పాఠశాల విద్యార్థులు సీహెచ్.కవిత,కె.మహేంద్ర , రాష్ట్రస్థాయి అండర్-14 విభాగం వాలీబాల్ పోటీలకు వాకలపూడి రూప ఎంపికయ్యారని చెప్పారు. కాంస్య పతకం సాధించిన విద్యార్థినితో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించిన వారిని హెచ్ఎంతో పాటు పీడీ శ్రీకాంత్, ఉపాధ్యాయులు అభినందించారు.

మాదక ద్రవ్యాల జోలికి పోవద్దు

శృంగవరపుకోట: మాదకద్రవ్యాల వినియోగంతో జీవితాలు నాశనం అవుతాయని, వాటిజోలికి పోవద్దని ఎస్ఈబీ సీఐ ధర్మారావు విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. ఎవరైనా మాదక ద్రవ్యా లు విక్రయించినా, రవాణాకు పాల్పడుతున్నట్టు తెలిసినా టోల్‌ఫ్రీ నంబర్ 14500కు సమాచారం అందించాలని కోరారు. అధ్యాపకులు, ఎస్ఈబీ ఉద్యోగులు పాల్గొన్నారు.

విలీనం చేయవద్దు

కొత్తవలస రూరల్: అప్పన్నదొరపాలెం గ్రామంలోని శ్రీదారాపైడమ్మ తల్లి ఆలయాన్ని దేవదాయ శాఖలో విలీనం చేయవద్దని కోరుతూ దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ వినోద్ కుమార్‌కు గ్రామపెద్దలు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయాన్ని దేవదాయశాఖలో విలీనం విలీనం అంశంపై అభ్యంతరాలు ఉంటే జనవరి 2 లోగా తెలియజేయాలని ఆలయం వద్ద ఇటీవల నోటీసు అతికించారని తెలిపారు. ఆలయాన్ని దేవదాయ శాఖలో విలీనం చేయడానికి తాము వ్యతిరేకమని గ్రామపెద్దలు చెప్పారు.

సచివాలయంలో ఆధార్ సేవలు ప్రారంభం



ఆధార్ సేవలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి మండలంలోని కాపుశంబాం సచివాలయంలో ఆధార్‌సేవలను స్థానిక సర్పంచ్ లెంక సుశీల, ఎంపీటీసీ టి.సంజీవరా వు, పీఏసీఎస్ అధ్యక్షుడు లెంక శ్రీరాములు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇది వరకు ఆధార్ కార్డులకు సంబంధించి ఏ సమస్య ఉన్నా మండల కేంద్రాల్లోని మీ-సేవ కేంద్రాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇక నుంచి కాపుశంబాం సచివాలయ పరిధి ప్రజలకు ఆ ఇబ్బందులు ఉండవని , సచివాలయంలోనే ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. సచివాలయ కార్యదర్శి హరిబాబు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

హామీల అమల్లో సీఎం జగన్ ఆదర్శం

- ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తం పెంపు
- పింఛన్ల పంపిణీలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



జామి: జామిలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు



చీపురుపల్లి: లబ్ధిదారులకు పింఛన్ డబ్బులు అందజేస్తున్న జెడ్పీటీసీ శిరీష, తదితరులు

జామి: ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 98 శాతం తన మూడున్నరేళ్ల పాలనలో అమలు చేసి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలిచారని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరా వు అన్నారు. మండలంలో నూతనంగా మంజూరైన పింఛన్లను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో లబ్ధిదారులకు సోమవారం ఆయన పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవాడి కళ్ల ల్లో ఆనందం చూడలన్నదే సీఎం లక్ష్యమని, ఆ దిశ గానే పాలన సాగిస్తున్నారన్నారు. ఇచ్చిన మాట ప్ర కారం పింఛన్ మొత్తాన్ని మూడో దపా రూ.250 పెంచి మొత్తంగా రూ.2,750 అందిస్తున్నారని చెప్పారు. ఎస్.కోట నియోజకవర్గం పరిధిలో కొత్తగా 176 మందికి పింఛన్లు మంజూరయ్యాయని తెలిపా రు. ఒక్క రూపాయి అవినీతికి తావులేకుండా, పారదర్శకంగా అర్హులకు పథకాలు మంజూ రు చేస్తున్నా మని అన్నారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఆ పార్టీ జెండా మోసిన వారికి, ఇంటిపై కట్టిన వారికి, జన్మభూమి కమిటీలకు లంచం ఇచ్చిన వారికే పథకాలు అందేవని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలు అందిస్తోందని, ప్రతి ఒక్కరూ గత పాలనకు ప్రస్తుత పాలనకు వ్యత్యాసం గమనించి, మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఎంపీపీ సబ్బవరపు అరుణ, జెడ్పీటీసీ గొర్లె సరయు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గొర్లె రవికుమార్, మాజీ ఎంపీపీ కాకర్ల పూడి సూరిబాబు రాజు,వైస్,ఎంపీపీ గేదెల వెంకటరావు, జామి మేజర్ పంచాయతీ స ర్పంచ్ చిప్పాడ లక్ష్మి,ఉప సర్పంచ్ అల్లు పద్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు,ఎంపీడీఓ సతీష్,తహసీల్దార్ హేమంత్‌కుమార్, ఈఓపీఆర్‌డీ ఏ.వి.లక్ష్మి, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,సచివాలయకన్వీనర్లు పాల్గొన్నారు.

నేడు..

కొత్తవలస/లక్కవరపుకోట: కొత్తవలస,ఎల్.కోట మండలాల్లో నూతనంగా మంజూరైన పింఛన్లు, రేషన్ కార్డులను ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు మంగళవారం పంపిణీ చేయనున్నారని ఎంపీడీఓలు వై.పద్మజ, కె.రూపేష్ సోమవారం తెలిపారు. కొత్త వలస మండల కేంద్రంలోని భారత్ డిఫెన్స్ అకాడ మీ సమీపంలోని కల్యాణ మండపంలో, నిర్వహించే కార్యక్రమానికి ఆ మండల నూతన లబ్ధిదారులు, ఎల్.కోట మండలానికి సంబంధించి ఆ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమానికి నూతన లబ్ధిదారులు హాజరు కావాలని వారు కోరా రు.

చీపురుపల్లి: నూతనంగా మంజూరైన పింఛన్లను చీపురుపల్లి మేజర్ పంచాయతీ పరిధి కొత్త అగ్రహారం, జి.అగ్రహారం, రిక్షాకాలనీ, రామాంజనేయకాలనీ, అంబేడ్కర్ కాలనీ, సెగిడివీధి, పిల్లపేట, చిలుకూరివీధి, కూరాకులవీధి, రెల్లివీధి, దేవాంగులవీధిలో లబ్ధిదారులకు జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష పంపిణీ చేశారు. మేజర్ పంచాయతీ సర్పంచ్‌తో పాటు నాయకులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, బెల్లాన వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వేపాడ: మండలంలోని కృష్ణారాయుడుపేటలో లబ్ధిదారులకు ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ సీహెచ్.ముసలినాయుడు, ఉపసర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ అలబోని పైడిబాబు, సచివాలయ కన్వీనర్ బోజంకి శ్రీను పాల్గొన్నారు.

చీపురుపల్లిరూరల్: మండలంలోని పత్తికాయవలసలో చీపురుపల్లి ఏఎంసీ చైర్మన్ దన్నాన జనార్దన్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు.

బొండపల్లి: మండలంలో అన్ని రకాల పింఛన్‌దారులు 8,094 మంది ఉండగా వారిలో 6,235 మందికి సోమవారం సాయంత్రానికి గ్రామ వలంటీర్లు పింఛన్ అందజేశారు.

దత్తిరాజేరు: పెదమానాపురం గ్రామంలో లబ్ధిదారులకు జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి సోమవారం పింఛన్లు పంపిణీ చేశారు. సర్పంచ్ గొటివాడ దాసు, ఎంపీటీసీ కన్నయ్య,ఉప సర్పంచ్ ఆదినారాయణ, గ్రా మ పెద్దలు పాల్గొన్నారు.



దత్తిరాజేరు: పెదమానాపురంలో పింఛన్‌దారులతో జెడ్పీటీసీ రాజేశ్వరి



వేపాడ: కృష్ణారాయుడుపేటలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సత్యవంతుడు



చీపురుపల్లిరూరల్ : పత్తికాయవలసలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్మన్ జనార్దన్